ప్రకాశం జిల్లా తేది:24.09.2022

**హెల్మెట్ ధారణ విశిష్టతను, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వలన జరిగే అనర్థాల పట్ల ప్రజలకు వినూత్న డెమో ద్వారా అవగాహన కల్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.యస్ గారు**

**ట్రాఫిక్ నియమాలు పాటించండి... రోడ్డు ప్రమాదాల బారిన పడకండి: జిల్లా ఎస్పీ గారు**

**జిల్లాలో "నో యాక్సిడెంట్ డే" డ్రైవ్ పటిష్ట అమలు వలన తీవ్ర రోడ్డు ప్రమాదాలు 14.5 శాతం, మరణాలు 16 శాతం తగ్గుదల**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతి శనివారం అమలు చేస్తున్న"నో యాక్సిడెంట్ డే" డ్రైవ్లో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ గారు వినూత్న అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఒంగోలులోని మంగమూరు జంక్షన్ మరియు వెంగముక్కలపాలెం జంకన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు మరియు ప్రజలకు ఎస్పీ గారు స్వయంగా హెల్మెట్ ధారణ విశిష్టతను, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వలన జరిగే అనర్థాల గురించి ఆలోచింపజేసే డెమో ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ డెమోలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఫైన్ వెయ్యకుండా వారిచే గెటప్ వేయించి బైక్ యాక్సిడెంట్ జరిగితే తలకు, చేతులకు మరియు ఇతర శరీర భాగాలకు తీవ్ర దెబ్బలు తగిలి రోధిస్తారో ప్రదర్శింపజేసి ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చూపించడం జరిగింది. అదే విధంగా, వారి గెటప్ యొక్క సెల్ఫీని వారి కుటుంబ సభ్యులకు పంపి వారు నిజంగా గాయాలతో ఎంత ఆందోళన చెంది భాదపడతారో తెలుసుకునేలా చేసారు. అనంతరం రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమ నిబంధలపై వాహనదారులు మరియు ప్రజలచే ఎస్పీ గారు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువమంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, చాల మందికి బ్రెయిన్ డామేజ్ అయ్యి కోమాలోకి వెళ్లడం, పెరలాసిస్ కు గురికావడం వంటి ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమపై కుటుంబాల భద్రత, పోషణ ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తించి తప్పకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు.

అలాగే ప్రజలు వారి కుటుంబంలోని సభ్యులకు బైక్ యాక్సిడెంట్ జరిగి దెబ్బలు తగిలితే ఎలా తల్లడిల్లిపోతారో గుర్తించుకొని ఎవరైనా బైక్‌పై బయటకు వెళ్తుంటే ఇంట్లోని వారు బాధ్యతాయుతంగా అతనికి హెల్మెట్ ఇవ్వాలని కోరారు. ప్రజలు ట్రాఫిక్ ఫైన్ లతో ఆర్థిక భారం మోపుతున్నారని ఆవేదన చెందకుండా , తమ భద్రతా దృష్ట్యా మాత్రమే ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేస్తున్నారని అర్థం చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ప్రతి శనివారం "నో యాక్సిడెంట్ డే" డ్రైవ్ ద్వారా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ మరియు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తీవ్ర రోడ్డు ప్రమాదాలను 14. 5 శాతం, మరణాలను 16 శాతం వరకు తగ్గించగలిగామని ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, DSB DSP బి.మరియాదాసు,ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, ఒంగోలు తాలూకా సిఐ శ్రీనివాస రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.









